క్లుప్తంగా

కొమ్మాలలో కంటి వైద్యశిబిరం

అర్వపల్లి : కొమ్మాలలో ఈ నెల 13వరకు కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతుందని కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ చినపాక మణిరత్నం, సీహెచ్‌ఓ ఎల్.చరణ్ తెలిపారు. మంగళవారం వారు అర్వపల్లిలో మాట్లాడారు. ప్రస్తుతం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. 18ఏళ్ల పైబడి కంటి సమస్యలున్న ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. అవసరమైనవారు ఉచితంగా మందులు, అద్దాలు పొందాలని సూచించారు.

12నుంచి ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

అర్వపల్లి : మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామంలో అనిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం ఈ నెల 12న ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు కేతిరెడ్డి శివారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ బహుమతి రూ. 25,016 నగదు, షీల్డ్, ద్వితీయ బహుమతి రూ. 15,016 నగదు, షీల్డ్, తృతీయ బహుమతి రూ. 10,016 నగదు, షీల్డ్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. క్రీడాకారులు నిర్వాహకులు నరేష్ 7993622757, గణేష్ 8328499099, వీరయ్య 9948946330, సాయి 8309903937 సెల్ నంబర్‌లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

గోదావరి జలాలను పునరుద్ధరించాలి

అర్వపల్లి : గోదావరి జలాలను వారబందీ విధానంతో సంబంధం లేకుండా వెంటనే పునరుద్ధరించాలని మండల రైతులు నీటిపారుదల శాఖ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. వారబందీ విధానంతో మూడు రోజుల కిందట నీటిని నిలిపివేయడంతో చేతికొచ్చే పంటలు ఎండిపోతున్నాయని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గోదావరి జలాలను పునరుద్ధరించి తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

సూర్యాపేట రూరల్: రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ ఘటన సూర్యాపేట మండల పరిధిలో మంగళవారం చేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్తున్న లారీ ఖమ్మం నుంచి హైదరాబాద్ వస్తున్న టాటా ఏస్ వాహనాన్ని రాయినిగూడెం సమీపంలో ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురికి స్వల్ప గాయాలవగా సూర్యాపేట జనరల్ ఆసుపత్రికి తరలించారు. జాతీయ రహదారిపై ట్రాఫిక్ స్తంభించడంతో రెండు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఈ ఘటనపై ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

రూ.30లక్షలతో ఆలయ పునర్నిర్మాణం


నిర్మాణంలో ఉన్న ఆలయం

అర్వపల్లి : మండల పరిధిలోని కొమ్మాల గ్రామంలో సుమారు 300ఏళ్ల కిందట నిర్మించిన అభయాంజనేయస్వామి ఆలయం పూర్తిగా శిథిలమై కూలేదశకు చేరింది. అయితే ఈ ఆలయాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదు. దీంతో గ్రామానికి చెందిన వ్యాపారి గోల్ల రమేష్–మమత దంపతులు ఆలయ పునర్నిర్మాణానికి ముందుకొచ్చారు. ఇటీవల పునర్నిర్మాణ పనులు మొదలుపెట్టారు. ఎంత ఖర్చయినా తామే స్వచ్ఛందంగా నిర్మిస్తామని పనులు జరిపిస్తున్నారు. అభయాంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణానికి సుమారు రూ.30లక్షలకు పైగానే ఖర్చవుతాయని అంచనా వేశారు. ఆంధ్రప్రదేశ్ నుంచి శిల్పులను పిలిపించి వారితో ఆలయాన్ని పునర్నిర్మిస్తున్నారు. పురాతన కట్టడాలను మైమరిపించే విధంగా అన్ని హంగులతో ఈ ఆలయాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం పనులు పూర్తి కావొస్తున్నాయి. ఈ నెలాఖరులోగా ఆలయ ప్రారంభోత్సవం జరుగుతుందని దాత రమేష్ చెప్పారు.

నేడు తుంగతుర్తిలో మహిళా దినోత్సవ సభ

తుంగతుర్తి: అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని రామాలయం వద్ద సభ నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ మోహన్‌రావు తెలిపారు. తుంగతుర్తిలో సభ ఏర్పాట్లను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సభలో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ పాల్గొంటారని తెలిపారు. సభలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయన వెంట సీఐ నాగార్జునగౌడ్, ఎస్‌ఐ డానియేల్‌కుమార్, ఏపీఎం నర్సయ్య, సీసీ గిరి, నాయకులు తాటికొండ సీతయ్య, వెంకటేశ్వర్లు, వెంకన్న ఉన్నారు.


ఏర్పాట్లను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

హోలీ.. రంగుల కేళీ

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాల్లో మంగళవారం ప్రజలు హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రంగులు చల్లుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్


సూర్యాపేటలో హోలీ వేడుకల్లో పాల్గొన్న మెడికల్ కళాశాల విద్యార్థులు


దురాజ్‌పల్లి : సూర్యాపేటలో కలెక్టర్ వెంకట్రావుకు రంగులు పూస్తున్న ఉద్యోగులు


దురాజ్‌పల్లి : సూర్యాపేటలో హోలీ వేడుకల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్


తిరుమలగిరిలో హోలీ వేడుకల్లో పాల్గొన్న జిల్లా వైద్యాధికారి కోటాచలం


అర్వపల్లిలో వేడుకల్లో జెడ్పీటీసీ, తదితరులు


నాగారంలో హోలీ ఆడుతున్న చిన్నారులు


చివ్వెంల : ఐలాపురంలో..


తుంగతుర్తి : కొత్తగూడెంలో..


నూతనకల్‌లో..


సూర్యాపేటలో హోలీ ఆడుతున్న నాయకులు


మద్దిరాల : మామిళ్లమడవలో..


చివ్వెంల : వేడుకల్లో పాల్గొన్న న్యాయవాదులు


సూర్యాపేట మెడికల్ కళాశాలలో..


సూర్యాపేటలో వేడుకల్లో పాల్గొన్న ట్రాన్స్‌జెండర్లు


సూర్యాపేటలో యువకుల కేరింతలు..

కూలి పనిచేసి.. పరుపులు కుడుతూ..

- కూతుళ్లను ప్రయోజకులను చేసిన మైబూబి


పరుపుల తయారీలో నిమగ్నమైన మైబూబి

మహిళా దినోత్సవం

అర్వపల్లి : సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన షేక్ మైబూబి భర్త అబ్బసలీ 2006లో మరణించాడు. దీంతో కుటుంబ భారమంతా మైబూబీపైనే పడింది. ఉన్న ఎకరం భూమికి నీటివసతి లేక పడావుపడి ఉంది. దీంతో చిన్నపిల్లలైన ఇద్దరు అమ్మాయిలను చదివించుకుంటూ ఆమె కూలినాలి పనులు చేస్తూ జీవనం సాగించింది. ప్రస్తుతం ఇద్దరు అమ్మాయిల పెళ్లిళ్లు చేసింది. పెద్ద కూతురు నజీమాబేగం హైదరాబాద్‌లో ఓ కార్పొరేట్ ఆసుపత్రినందు ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తోంది. ఆమె భర్త ఫకృద్దీన్ హైదరాబాద్‌లో ఓ కార్పొరేట్ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. అలాగే రెండో కూతురు షమీనాబేగం ఇటీవల కానిస్టేబుల్‌గా ఎంపికైంది. ఆమె భర్త ఎక్బాల్ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నారు. కాగా మైబూబి కొంతకాలంగా హైదరాబాద్‌లో ఫేమస్ బెడ్‌వర్క్ దుకాణాన్ని ప్రారంభించి పరుపులు కుడుతూ జీవనం సాగిస్తోంది.


ఇద్దరు కుమార్తెలతో మైబూబి

ధైర్యంతో ముందుకు సాగుతున్నా

భర్త అకాల మరణం చెందినప్పుడు ఇద్దరు అమ్మాయిలు చిన్నపిల్లలు. కూలి పనికి వెళ్లి వారిని చదివించా. కుటుంబ భారం మోస్తూనే ఇద్దరికి పెళ్లిళ్లు చేశా. ఇద్దరు అమ్మాయిలు ఉద్యోగాలు చేస్తూ స్థిరపడ్డారు. ఉన్న ఊరిలో పనిదొరక్క హైదరాబాద్‌కు వెళ్లి పరుపుల దుకాణం పెట్టి వ్యాపారం చేసుకుంటున్నా. పట్టుదలతో ధైర్యంగా ముందుకెళ్లడంతో కుటుంబం సాఫీగా నడుస్తుంది. - మైబూబి

కుటుంబంలోనే ముందుగా మార్పు రావాలి



దురాజ్‌పల్లి : సమాజంలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారు. అయినా నేటికీ అక్కడక్కడ మహిళలపై వివక్ష కనబడుతోంది. ఆడపిల్ల, మగపిల్లాడు అని వేరుగా చూడకుండా అన్ని విషయాల్లో ఇద్దరినీ సమానంగా చూస్తూ ముందుగా కుటుంబం నుంచే మార్పు రావాలి. పిల్లలకు విలువలు నేర్పుతూ పెంచాలి. మహిళలు తమ హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి. ఆపదనుంచి బయటపడేందుకు సెల్ఫ్ డిఫెన్స్ నేర్చుకుంటే మంచిది.
- జ్యోతిపద్మ, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమశాఖ అధికారిని

మహిళలు ఉన్నతంగా ఎదగాలి

దురాజ్‌పల్లి : ప్రతి మహిళ ఆదిపరాశక్తి అంటారు. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ ఉండదు. ముఖ్యంగా మహిళలు ఉన్నతంగా ఎదగాలి. మెదడుకు పదును పెడితే ప్రతి రంగంలో ముందుంటారు. హక్కులు, చట్టాల గురించి అవగాహన పెంచుకోవాలి. ముఖ్యంగా బాలికలు నిత్యం జాగ్రత్తగా ఉంటూ ముందుకుపోవాలి. భవిష్యత్‌లో మంచి ఉద్యోగంలో స్థిరపడేలా ప్రణాళిక ప్రకారం కష్టపడి చదువుకోవాలి. ఏదైనా ఇబ్బంది జరిగినా, ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే మౌనంగా ఉంటే మరింత ప్రమాదం. అదే విషయాన్ని సంబంధిత అధికారులు, ముఖ్యంగా తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లాలి. అప్పుడే సమస్య శాశ్వతంగా దూరమవుతుంది. ఏదైనా ఆపద వస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలి.
- శిరీష, ఈడీ, జిల్లా ఎస్సీ కార్పొరేషన్

శ్రీసీతారామాంజనేయస్వాములకు జలాభిషేకం

మద్దిరాల : మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామంలో శ్రీసీతారామాంజనేయస్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా మంగళవారం రెండో రోజు నూతన విగ్రహాలకు జలాభిషేకం నిర్వహించారు. బుధవారం నూతన దేవాలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపన జరుగుతుందని ఆలయ అర్చకుడు అనంతరామశాస్త్రీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బర్పటి ఉపేందర్, ఎంపీటీసీ నాగెల్లి శ్రీలత, శ్రవణ్‌కుమార్, ప్రతిష్ఠాపన కమిటీ చైర్మన్ రేట్నేని వెంకటయ్య, దేవాలయ కమిటీ చైర్మన్ తాందారి ప్రతాప్, దుగ్యాల రవీందర్‌రావు, శ్రీనివాసరావు, సోమేశ్వర్‌రావు, చాపల వెంకన్న, జన్నయ్య, తీగల వెంకన్న, మారెల్లి యాకయ్య, మల్లయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.


రెడ్డిగూడెంలో శ్రీసీతారామాంజనేయస్వామి విగ్రహాలకు జలాభిషేకం చేస్తున్న మహిళలు

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి


మాట్లాడుతున్న జయలక్ష్మి

నాగారం : మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని పీఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు బయ్యం జయలక్ష్మి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామంలో పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలపై దాడులు జరగకుండా వారికి రక్షణ కల్పించాలన్నారు. మహిళలకు భద్రత పెంచి, కఠిన చట్టాలను రూపొందించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు సంపెట కాశయ్య, బొడ్డు శంకర్, దండోలు ధనుంజయ్, పీఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు కాత లింగమ్మ, యానాల రోజా, తుక్కాని అనసూర్య, బాషబోయిన లక్ష్మి, రాధ, మద్రిపెల్లి లక్ష్మి, తంగెళ్లపల్లి సోమక్క, కాసం లక్ష్మి, ఏనుగుల అంజయ్య, మంజుల, శివకోటి, ధనలక్ష్మి, కొండ నర్సమ్మ, శోభ, వీరమ్మ, మమత తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ చెన్నకేశవస్వామి కల్యాణం


పిల్లలమర్రిలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు


వేడుకలకు హాజరైన భక్తులు

సూర్యాపేట రూరల్ : పిల్లలమర్రిలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి కల్యాణాన్ని సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. పిల్లలమర్రి శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయ వార్షిక అధ్యయన బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉత్సవాలు జరుగుతున్నాయి. స్వామి వారి కల్యాణానికి ముందుగా ఎదుర్కోలు మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మంగళవారం ఉదయం మహిళల కోలాటం, డీజే చప్పుళ్లతో గ్రామ వీధుల్లో స్వామి వారి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు. అనంతరం దేవాలయం దగ్గర అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో దేవాలయ సమన్వయ కమిటీ సభ్యులు రాపర్తి మహేష్ కుమార్, కొరివి సతీష్, సట్టు పుష్ప, బంగారి చిన్నమల్లయ్య, లొడంగి నాగరాజు, అర్చకులు వరదాచార్యులు, రఘువరన్ ఆచార్యులు, రాఘవాచార్యులు, రామానుజాచార్యులు పాల్గొన్నారు.

శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు


ధ్వజస్తంభం వద్ద పూజలు చేస్తున్న పూజారులు


ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

చివ్వెంల : బి.చందుపట్ల గ్రామంలోని శ్రీ అలివేలు మంగ సమేత స్వయంభు శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఎదుర్కోలు, ధ్వజారోహణ కార్యక్రమం, కల్యాణోత్సవం నిర్వహించారు. ఈ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. వంద కళశాలతో అభిషేకం నిర్వహించారు. వేద పండితులు మంత్రోచ్ఛరణతో స్వామి వారికి పూజలు జరిపారు. ఈ సందర్భంగా స్వామి వారికి మండల పీఏసీఎస్ చైర్మన్ మారినేని సుధీర్‌రావు పట్టు వస్త్రాలు సమర్పించారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేకత ఉన్న గరుడ ముద్దను తీసుకునేందుకు సంతానం లేని వారు ప్రత్యేకంగా పోటీ పడ్డారు. కార్యక్రమంలో సర్పంచ్ బోయిళ్ల కృష్ణ, ఉప సర్పంచ్ శివరాత్రి కృష్ణ, ఆలయ కమిటీ చైర్మన్ ముద్ద వెంకన్న పాల్గొన్నారు.

నర్సరీలపై 'వేసవి' ప్రభావం

- చలువ పందిళ్లు లేకపోవడంతో మొక్కలు ఎండిపోయే ప్రమాదం
- వారం రోజుల్లో షేడ్‌నెట్ల ఏర్పాటుకు అధికారుల ప్రణాళిక

అర్వపల్లి : వేసవి ఎండలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. దీంతో మనుషులేకాదు మూగజీవాలు సైతం అల్లాడి పోతుండగా, చెట్లు, మొక్కలు ఎండిపోతున్నాయి. కాగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తెలంగాణకు హరితహారం కార్యక్రమం 9వ విడత ఇప్పటికే మొదలైంది. నర్సరీల ద్వారా మొక్కలు పెంచుతున్నారు. ఈ విడతలో 1.80 లక్షల మొక్కలను పెంచాలని లక్ష్యంగా పెట్టుకొని విత్తనాలు నాటారు. ఇందులో భాగంగా ఒక్కో నర్సరీకి 5 నుంచి 15వేల వరకు మొక్కలు పెంచుతున్నారు.

నీడ పందిళ్లు ఏవి..

జాజిరెడ్డిగూడెం మండలం వ్యాప్తంగా 17 నర్సరీలలో ఈసారి 1.80 లక్షల మొక్కలు పెంచుతున్నారు. అన్ని నర్సరీలలో ప్లాస్టిక్ కవర్ల నందు మట్టి పోసి విత్తనాలు నాటారు. నాటిన విత్తనాలు మొక్కలుగా ఎదుగుతున్నాయి. కానీ ఎండలకు ఈ మొక్కలు ఎండిపోకుండా ప్రతి వేసవిలో నీడ పందిళ్లు (షేడ్‌నెట్) ఏర్పాటు చేస్తారు. కానీ ఈసారి నీడ పందిళ్ల ఏర్పాటు మొదలు కాలేదు. మండల పరిధిలోని కుంచమర్తి గ్రామంలో మాత్రమే నీడ పందిరిని ఏర్పాటు చేశారు. అయితే మిగిలిన 16 గ్రామపంచాయతీల్లో షేడ్ నెట్లు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈనీడ పందిళ్లను గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఇప్పటికైనా షేడ్ నెట్లు ఏర్పాటు చేసి మొక్కలు ఎండిపోకుండా చూడాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.


జాజిరెడ్డిగూడెంలో నీడ పందిరిలేని నర్సరీ

చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలి



హరితహారం కార్యక్రమంలో భాగంగా పెంచుతున్న నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా చలువ పందిళ్లను వెంటనే ఏర్పాటు చేయాలి. రోజురోజుకూ ఎండలు పెరుగుతున్నాయి. నర్సరీలకు నీడ కల్పిస్తే మొక్కలు బాగా ఎదుగుతాయి.
- వజ్జె శ్రీనివాస్, రైతుసంఘం నాయకుడు

వారం రోజుల్లో ఏర్పాటు




మండలంలోని 17 నర్సరీల్లో ఈసారి 1.80లక్షల మొక్కలను పెంచుతున్నాం. ఈ మొక్కలు ఎండిపోకుండా ఉండటానికై నీడ పందిళ్లను వెంటనే ఏర్పాటు చేయాలని గ్రామపంచాయతీలను ఆదేశించాం. కుంచమర్తిలో పందిరి ఏర్పాటు చేశారు. మిగిలిన వాటిలో వారం రోజుల్లో ఏర్పాటు చేయిస్తాం.
- చిలుక ఉపేందర్, ఏపీఓ ఉపాధిహామీ పథకం

వీధి కుక్కలతో జనం బెంబేలు

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో కుక్కల బెడద తీవ్రంగా ఉంది. రోడ్లపై గ్రామ సింహాలు యథేచ్ఛగా సంచారం చేస్తుండటంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. వీధుల్లో కుక్కలు రోజు రోజుకూ విజృంభిస్తున్నాయి. అడ్డు వచ్చిన వారిపై దాడి చేస్తున్నాయి. ఇప్పటికే పలుమార్లు కుక్కల దాడిలో గాయపడి పలువురు ఆసుపత్రిలో చికిత్స పొందారు. రోడ్లపై కుక్కలు ద్విచక్ర వాహనదారులను కూడా వదలడం లేదు. కుక్కల బెడదపై పలుమార్లు ప్రజా ప్రతినిధులు, మున్సిపాలిటీ, పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ఇప్పటికైనా కుక్కల బెడద తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.


తిరుమలగిరిలో సంచరిస్తున్న కుక్కలు

గుంపులుగా సంచరిస్తున్నాయి



వీధుల్లో కుక్కలు గుంపులు, గుంపులుగా తిరుగుతున్నాయి. సాయంత్రం, రాత్రి వేళల్లో బైక్‌లపై వెళ్లాలంటే భయమేస్తోంది. అధికారులు స్పందించి కుక్కల బారి నుంచి రక్షించాలి.
- కడెం లింగయ్య, తిరుమలగిరి

విద్యార్థులు భయపడుతున్నారు



వీధుల్లో కుక్కలు అధికంగా ఉన్నాయి. విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటే భయపడుతున్నారు. పాఠశాలలకు నడుచుకుంటూ వెళ్లే విద్యార్థుల పైకి వీధి కుక్కలు ఎగబడుతున్నాయి. ప్రజా ప్రతినిధులు, అధికారులు కుక్కల బెడదను నివారించాలి.
- మోహన్, తిరుమలగిరి

సూర్యక్షేత్రాన్ని సందర్శించిన మలేషియా దేశస్తులు

అర్వపల్లి: తిమ్మాపురంలోని అఖండజ్యోతిస్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రాన్ని మంగళవారం మలేషియా దేశస్తులు సందర్శించారు. మలేషియా దేశరాజధాని కౌలాలంపూర్‌కు చెందిన మరిమారన్, గోపి, రామ్, సెల్వన్, గణేషన్‌తోపాటు కొంతమంది ఇక్కడి క్షేత్రానికి వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. క్షేత్ర విశిష్టతను క్షేత్ర వ్యవస్థాపకుడు కాకులారపు జనార్దన్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. కాగా ఈక్షేత్రం ఎంతో బాగుందని, ఈ క్షేత్రానికి రాబోయే రోజుల్లో మంచి గుర్తింపు రానుందని మలేషియా దేశస్తులు ఈసందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గణపురం నరేష్, అర్చకులు పాల్గొన్నారు.

డివైడర్ ఏర్పాటు చేయాలని రాస్తారోకో

చిలుకూరు : చిలుకూరు హరిజనవాడ వద్ద కోదాడ– జడ్చర్ల జాతీయ రహదారిపై డివైడర్ లేకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, తక్షణమే అధికారులు డివైడర్, డ్రెయినేజీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం హరిజనవాడ వాసులు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జాతీయ రహదారిపై అధికారులు కనీసం ప్రమాద హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. తక్షణమే ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వారికి నచ్చజెప్పి ధర్నాను విరమింపజేశారు. అదేవిధంగా డివైడర్ సమస్యను డీఈ రవీందర్‌రెడ్డికి పోలీసులు ఫోన్‌లో తెలుపగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కందుకూరి ఉపేందర్, గజ్జి ముత్యాలు, నూకపంగు ఉపేందర్, సిద్దెల ప్రభాకర్, కందుకూరి కృష్ణమూర్తి, అమరారపు శ్రీను, సిద్దెల రాములు, శ్రీను, చిరంజీవి, నాగయ్య, నాగరాజు, రంజిత్, సాయి, గణేష్ పాల్గొన్నారు.


చిలుకూరులో రాస్తారోకో చేస్తున్న హరిజనవాడ వాసులు